సంపుటము VII
నెం. 2

21 సెప్టెంబరు, 1992,
సోమవారము.
(శక సం. 1914,
భాద్రపదము-30).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | వివరణ నిమిత్తం కోరిన అంశం : 19.9.1992 తేదీ టేప్పులోని అసభ్య పదజాలము గురించి. | .. | 45 |
| 2. | ప్రకటన | .. | 62 |
| 3. | సభా కార్యక్రమము | .. | 64 |
| 4. | ప్రకటన | .. | 65 |
| 5. | 1992-93 సం.నకు బడ్జెటు గ్రాంట్లకొరకు | .. | 66 |
| | అభ్యర్థన నెం. – పట్టణాభివృద్ధి | .. | 66 |
| | అభ్యర్థన నెం. – స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్య సంస్థలకు నష్టపరిహారములు, కేటాయింపులు. | .. | 66 |
| | అభ్యర్థన నెం. – గ్రామీణాభివృద్ధి (ప్రతిపాధింపబడినవి) | .. | 66 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1992.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

ఏడవ సమావేశము : ఇరవై మూడవ రోజు)

సోమవారం, 21 సెప్టెంబరు, 1992

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### వివరణ నిమిత్తం కోరిన అంశం

### 19–9–92 తేదీ టేపులోని అసభ్య పదజాలము గురించి

(అనేక మంది సభ్యులు నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:– నేను నుంచున్నప్పుడు మీరందరు కూర్చోవాలి·· నేను కూర్చున్నాక మీరు లేవాలి· For an adjournment motion, I have already disallowed it. I have allowed two hours discussion as per the request.

(అనేక మంది ప్రతిపక్ష సభ్యులు. నో నో నో నో అన్నారు)

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):– అధ్యక్షా, మీకు దండము పెట్టి ఒక విషయం ఒక స్త్రీగా విన్నవించుకుంటాను· మొన్న ఈ సభలో ఒక జరగకూడని సంఘటన జరిగింది· ఒక వినకూడని పదజాలం వినిపించింది· దయచేసి మీరు ఈ భారత దేశంలో లేక ఆంధ్రదేశంలోని స్త్రీల పట్ల మీకు ఏ మాత్రం గౌరవం ఉన్నా మొన్న ఉదయం జరిగిన సంభాషణ టేపు తెచ్చి వినిపించండి అధ్యక్షా, మీకు చేతులెత్తి నమస్కారము చేస్తున్నాను (దుఃఖిస్తూ) ఆ టేపు తెచ్చి వినిపించండి అధ్యక్షా· టేపు తెచ్చి వినిపించండి· చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను· ఈ సభలో వినిపించండి, వాళ్ళ సంస్కారం ఎట్లా ఉంటుందో దయచేసి మీరు వినిపించండి అధ్యక్షా·

మిస్టర్ స్పీకర్:– రాజకుమారిగారు చెప్పిన దానికి, నేను టేపు వింటాను· అది వింటాను, ఏమైనా లోపలకు పోయి వింటాను· లెట్ మి హియర్. ది టేప్ ఫస్టు· ఏమిటంటే విద్యాధరరావుగారు ఏదో అన్నారు అన్న తరువాత ఇవి అన్నీ జరిగినాయి· మా మీద స్త్రీలకు రక్షణ లేకుండా ఉన్నది, ఏవో మాటలు అవి జరిగినాయి· మా మీద స్త్రీలకు రక్షణ లేకుండా ఉన్నది, ఏవో మాటలు అవి జరిగినాయి అన్నారు· నేను టేపు వింటాను· కూర్చోమన్నాను· మీరందరు కూర్చోండి·

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, మొన్న ఉదయం శాసనసభ సమావేశం మొదలు కాగానే అటునుంచి గొడవ మొదలైనప్పుడు నేను ఇటునుంచి మాత్రము ఏమి అన్నాను అంటే నను అన్నది మాత్రము పొలిటికల్‌గా మామూలుగా అసభ్య పదజాలం కాదు. కోర్టు తీర్పు మీకూ ఇచ్చింది కదా, కర్షక పరిషత్తు అని గుర్తు చేసే మాట నేను ఇక్కడ నుంచి గుర్తు చేశాను తప్ప ఎటువంటి అసభ్య పదాలు నేను చేయలేదు. రికార్డు కూడ మీరు వినండి. ఆ తరువాత ఆ సభలో ఏమి అన్నారో నాకు సరిగా గందరగోళములో వినిపించలేదు, నేను ఉండిపోయాను అధ్యక్షా. తరువాత చాలా మంది ప్రెస్ వారు గ్యాలరీలో కూర్చున్న వారు అనేకమంది ఇంకా ఇక్కడ రూములో కూర్చున్న వారు ఆ మైకులు దగ్గర కూర్చుని వింటున్నటువంటి వారు అపోజిషన్ లీడర్ దగ్గర నుంచి అధికార పార్టీ సభ్యుల దగ్గర నుంచి అన్ని పార్టీలు రూములలో విన్న వారు చాల అసభ్యకరమైన పదజాలము నా మీద చేశారు అని అన్నప్పుడు XXX అని ఒక మాట వారు తరచుగా వాడుతూ ఉంటే దానిని నేను లెక్క చేయను; ఎందుకంటే ఒక స్త్రీగా XXX పెట్టడంలో తప్పు లేదు గాని దానిని తప్పుగా అర్థముగా చేసుకోలేదు. న్యూస్ పేపరులో వచ్చినా కూడ నేను దానిని గురించి ఏమీ అనుకోలేదు. విద్యాధరరావుగారు డిప్యూటీ లీడరు హోదాలో అన్నా నేను అర్థము చేసుకోలేదు. కాని అంతకన్న భయంకరమైన పద జాలం వాడారు అని వారు చెప్పినప్పుడు నేను నమ్మలేకపోయాను; కాని పేపరులో వచ్చింది నిన్న ఉదయం. అసభ్యమైన పదజాలాన్ని తెలుగుదేశం సభ్యులు రాజకుమారి పైన చేశారు అని. ఈ పేపర్లు మీకు పంపిస్తున్నాను. ఆంధ్రప్రభ, ఈనాడు, ఇంకా అనేక చాల పత్రికలలో వచ్చింది. కొన్ని పేపర్లలో అసభ్యకరమైన పదజాలము రాజకుమారి గురించి వారు తొలగించారు అని ఉంది. కాని నాకు చెప్పింది ఏమిటంటే డిప్యూటీ లీడరుగారు, నేషనల్ ఫ్రంటు ఛైర్మన్‌గా ఉన్నటు వంటి ఈ మెయిన్ అపోజిషన్ లీడరు, తెలుగుదేశం పార్టీ లీడరుఅయిన ఎన్.టి. రామా రావుగారు కూడ భయంకరము అయిన వినలేనటువంటి పద జాలాన్ని అన్నారు.

(ఇంటరప్షన్సు)

దయచేసి టేపు వినిపించండి. ఆ పదజాలము వారు ఏమి అన్నారు నేను నోటితో నేను చెప్పలేను: నా నోటితో నేను చెప్పలేని పదజాలము. ఒక స్త్రీగా నా నోటితో నేను ఆ పద జాలాన్ని చెప్పలేను కనుక దయచేసి ఈ దేశంలో ఉన్న లేక ఈ రాష్ట్రములో ఉన్న స్త్రీల పట్ల మీకు ఏ మాత్రం గౌరవం వున్నా దయచేసి ఏ మాత్రం జాలి వున్నా అధ్యక్షా, మీరు దయచేసి టేపు తెప్పించి సభకు వినిపించండి అధ్యక్షా మీకు ఇదే నేను కోరుకునేది. ఆ తరువాత మీ నిర్ణయం ఏమైనా నేను శిరసావహిస్తాను. నేను ఆవేశంగా మాట్లాడతాను, ఆవేదనతో మాట్లాడుతానేగాని అసభ్యంగా మాత్రం నేను ఏనాడూ మాట్లాడలేదు. దయచేసి మీరు ఆలోచించండి. మీరు ఇప్పుడు టేపు తెప్పించి దయచేసి ఈ సభలో వినిపించాలనే నా కోరిక, నేను మరీ మరీ ప్రార్థిస్తున్నాను చేతులెత్తి. నేను అవి చెప్పమంటే ఆ పదాలు చెప్ప మంటే చెబుతాను. కాని నేను టేపు వినాలి. మీరు తెచ్చి వినిపించండి నాకు.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడే ముందు 'మీకు ఎలాంటి దయ వున్నా' అంటే - నాకు దయ తప్ప ఇంకెవరికి లేదు అన్నట్లు కనబడుతుంది. దయ నాకు ఉంది, లేదూ

XXX Expunged as ordered by the Chair.

అన్నది దేశం అంతా తెలుసు. అందరికి తెలుసు, ప్రజలకు తెలుసు, దయ నాకు ఉన్నది. స్త్రీలపైన, పురుషుల పైన ఉన్నది, మానవుల పైన ఉన్నది.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా,, మీరు టేపు తెప్పించి వింటారా?

మిస్టర్ స్పీకర్:- టేపు తెప్పించి వినే దానికి ముందు మీరు చెప్పినదానికి వినాలి కదా! టేపు తెప్పించి ఇక్కడ వినకున్నా లోపల వినాలి కదా, మీరు చెప్పారు. దానిని డిఫెండ్‌కి వినాలి కదా! అది కూడా వద్దు. విని దాని పదజాలం, మీకు ఏ కొసకు అయినా దయ ఉంటే అన్న పదాన్ని వాడకూడదు మీరు. నాకు తప్ప మీకు ఎవరికీ దయలేదని కూడా చెపుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- ఇప్పుడు తమరు విన్నారు, చీఫ్ విప్ రాజ కుమారిగారూ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు లేచి మాట్లాడుతున్నప్పుడు నేను రాజ కీయంగా హ్యాకోర్సు స్క్రిప్చర్స్ మేమేర కూడా వచ్చాయని చెప్పినప్పుడు అడ్డు తగిలానన్న మాట ఆవిడ అంగీకరించడం జరిగింది. తరువాత ప్రెస్ గాలరీస్, రూమ్స్‌లో విన్న వారు చెప్పారని చెప్పడం కూడా అర్థమైంది. దీనిని బట్టి మీకు స్పష్టంగా అర్థమవుతున్నది. నేను లేచి ఉపన్యాసం చెప్పేటప్పుడు ఎటువంటి పదజాలం వాడలేదు.

(ఇంటరప్షన్స్)

ఏం దయా, ఏంది, నేవు కూర్చుని మాట్లాడేది సమరసింహారెడ్డిగారు.... మంత్రులు....

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరిని అయినే ఎలా చేశానో అంత కంటె ఎవరు ఎక్కువ మాట్లాడకండి. కానివ్వండి ఏమి మాట్లాడతారు.

(INTERRUPTIONS)

I will hear you. ఆమెకు సమాధానం మీరు రానివ్వరేమోనని నా బాధ.

శ్రీ కె. విద్యాధరరావు:- తరువాత నేను, రామారావుగారు మాట్లాడేటప్పుడు అసభ్య కరమైన పదజాలాన్ని వాడారనే మాట కూడా ప్రస్తావించడం జరిగింది. మరి రామారావుగారు మాట్లాడినప్పుడు, నేను మాట్లాడినప్పుడు అందరు సభలో ఉన్నారు, ఎవరూ వినలేదు. ఇక్కడ రికార్డ్సులోకి వెళ్లింది లేదు. ఆవిడ ఆవేశంగా మా పార్టీ నాయకుడు లేచి మాట్లాడుతున్నప్పుడు నేను XXX అనే మాట, వాడిన మాట వాస్తవమే. కూర్చో, XXX అంతకంటే అసభ్యకరమైన పదజాలం నేను మాట్లాడినప్పుడు ఉంటే నేను నా విచారాన్ని వ్యక్తం చేయడములో ఎటువంటి సంకోచము లేదు. ఆవిడ బాధపడింది కాబట్టి నేను

---

*Expunged as ordered by the Chair.

అన్నానని, నేను నా పదజాలములో ఎటువంటి అసభ్య పదజాలం వాడలేదు. నేను కూర్చుని మాట్లాడేటప్పుడు ఆవిడ మీద ఆవేశముతో కాని మా నాయకుడు లేచి మాట్లాడేటప్పుడు అడ్డు తగిలినందుకు నేను అన్నది ఏదైనా టేప్స్‌లోకి వెళ్ళి ఉంటే ఆవిడకి బాధ కలిగిందనే మాట వ్యక్తపరచింది కాబట్టి నేను నా విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. అది ఒకవేళ టేప్స్‌లో ఉంటే, ఎందుకంటే స్క్రిప్టులో గాని ఉంటే సభలో లేచి దానిని ఇమ్మీడియేట్‌గా ఎక్స్‌పంజ్ చేయించడం జరిగేది. లేకపోతే నా చేత విచారం వ్యక్తం చేయడం, నేను లేచి విచారం వ్యక్తం చేయడం జరిగేది. టేప్స్‌లో వచ్చాయని ఆవిడ అంటోంది కాబట్టి ఆవిడ మాట మీద గౌరవం కొద్ది చెప్పాను దయచేసి అది రికార్డ్సు నుంచి తొలగించండి, నా విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:-** Maintain the minimum rules. దయచేసి కనీస సూత్రాని పాటించండి. క్వశ్చన్ అవర్ తప్ప మీరు ఇవన్నీ తీసుకోవడం, It is very much painful.

వైద్య, ఆరోగ్యశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య) – అధ్యక్షా, నార్మల్‌గా అయితే హౌవుస్ బిజినెస్ క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం కావాలని నా వరకు నేను పదే పదే తమకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభకు కూడా విజ్ఞప్తి చేశాను. ఈ రోజు కూడా నేను దానికి భిన్నముగా ప్రవర్తించాలనే ఆలోచనతో కాదు. ఒకే ఒక మాట తమకు సబ్మిట్ చేయాలి అనుకుంటున్నాను, నిర్ణయం మీది. ఒక స్త్రీని ఏ భాషలో మాట్లాడారు ఏమిటి అనేటటు వంటి మాట బహుశా ఇలాంటి సభలో ఆ టేపుల్లో ఏ పెద్దలు ఏ భాష మాట్లాడారో వినడం జరిగితే చాలా బాధ, హృదయము ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి కలుగుతుంది వారు ఒక మాట అన్నారు – ఇక్కడ అందరూ ఉన్నారు, ఇక్కడ ఏమీ లేదే అంటే ఒకవేళ ఆమెకు బాధ కలిగితే, అధ్యక్షా, అనేక సమయాలలో ఇక్కడ తీవ్రమైనటువంటి వాదప్రతివాదాలు, కేకలు వాటి మధ్య కొన్ని వినకుండా పోయే అవకాశం ఉంది. గతములో కూడా జరిగాయి. ఏదైనా మాట జరిగితే ఇదివరలో పదేపదే, బహుశా చంద్రబాబునాయుడుగారు నిన్నా, మొన్నా అన్నారు – మంత్రులకు అలవాటు అయిపోయింది అని మీరు ఏదో మాట్లాడి అపాలజీ చెప్పడం లోకానికి అంతాతెలుసు, మేము ఎన్నిసార్లు అపాలజీ చెప్పామో. సామూహికంగా మీరు నిన్న కాక మొన్న వచ్చి మీరు మొత్తం పార్టీ తరపున అపాలజీ చెప్పారు. వాటి జోలికి వెళ్ళనక్కరలేదు. కాని ఏ స్త్రీని అయితే గౌరవిస్తామని, స్త్రీ సమాజానికి చాలా ఆదర్శమని ఎట్లా చెపుతున్నారో ఆ స్త్రీని పట్టుకొని విమర్శించడం నాకు అభ్యంతరం లేదు కాని వాడినటువంటి భాష బహుశా నాగరికత కలిగినటువంటి ఏ మనిషి కూడా వాడని భాషను మామూలుగా మనము తల్లి కాని.....

(ఇంటరప్షన్స్)

వాటీజ్ దిస్. ఆయన, మాట్లాడుతూ ఉంటే కూర్చోబెడాండి.....

(ఇంటరప్షన్స్)

ఇది సామాన్యంగా అయితే విద్యాధరరావుగారు అది డ్రాప్ చేయండి, రికార్డ్సులోంచి తొల గించండి అని కోరితే అందరూ అంగీకరించి ఉండేవారం. కాని ఈ భాష అట్లా కనిపించడం లేదు. దానిని రికార్డ్సు నుంచి తొలగించబోయే ముందు కూడా తమరు శాసనసభలో పెట్టి వినిపిస్తారా, లేదూ ఆ పెద్ద మనుష్యులను పెట్టి మీ చాంబర్స్‌లో వినిపిస్తారా, I will leave it to you. రికార్డ్సు నుంచి తొలగించమనీ కాదు, ఉండడం అవసరం. బహుశా ఇదివరలో ప్రచారం సరిగా లేక అందరు పత్రికల వారు వినకపోతే అది విని ఆ భాష, ఎవరు ఏ భాష మాట్లాడారు అనేది లోకానికి తెలియడం అవసరం. వారి సంస్కృతి కూడా అర్థమవుతుంది. మేము మాట్లాడితే మా సంస్కృతి, మరొక మహానుభావుడు మాట్లాడితే ఆయన సంస్కృతి అర్థమవుతుంది. నేను తమకు ఇది సబ్మిట్ చేస్తూ ఒకటి చెప్పాలి. మీ నిర్ణయం ఏదయినా కాని, ఇది తొలగించే దానికి వారు రిక్వెస్ట్ చేసినా సరే వారే కాదు మరెవరు అయినా లేచి మేము కూడా మాట్లాడి ఉంటాము, మాది కూడా ఎక్స్‌పంజ్ చేయండి అంటే కాదు. మీరు వినాలి, కనీసం ప్రతిపక్ష నాయకులైనటువంటి వారికి కూడా వినిపించాలి, లోకానికి కూడా తెలియాలి అనేటటువంటి మాట తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను ఒకటే మాట చెపుతున్నాను.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్:- మీకు మినిమమ్ తెలవద్దా పేనల్ ఆఫ్ స్పీకర్‌గా కూర్చుంటారు. విచారం వ్యక్తం చేయడం - టేపు ఎవరు వినాలన్నా నా దగ్గర నుంచి పర్మిషన్ లేకుండా మీకు టేపు బహుశా రాదు. రెండు, ఆ విధంగా వచ్చినది మీకు అనుమానం అంటే టేపు వింటాను. ఎక్కడ వినాలనేది నేను నిర్ణయం చేసుకుంటాను. వారు విచారం వ్యక్తం చేస్తున్నాము అన్నారు. ఒకవేళ అటువంటి పదజాలం ఉండి ఉంటే తీసివేయమన్నారు, తీసి వేస్తారా, లేదా అనేది నా మీదనే విడిచిపెట్టారు. విచారం వ్యక్తం చేస్తూ అపాలజీ దాని మీద ఏమీ చేయాలి అన్నది విచారణ చేయాలి కదా, అన్నప్పుడు విషయం....

శ్రీ కె. రోశయ్య:- ఏ మాటకు అయితే, ఒక మాట, తొందరపడి -

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I have to tell you that it is for everybody. It is painful.

(Interruptions)

శ్రీ కె. రోశయ్య:- కొన్ని మాటలు ఉద్రిక్తమైన వాతావరణంలో కొన్ని పరుష మైనటువంటి మాటలు ఇటు నుంచి కాని అటునుంచి కాని రావడం కద్దు. వాటికి విచారం

వ్యక్తం చేయవచ్చు. కాని ఒక స్త్రీని పట్టుకొని పరుషమైనటువంటి మాటలు టేపులో వింటే తప్ప, విన్న తరువాత కూడా, నేను టేపు వినే అవకాశం లేదు తమ అధీనములో ఉంది. కాని వారు మాట్లాడినటువంటి మాటలను మరొక స్నేహితుల ద్వారా విన్న నాకు ఆశ్చర్యం కలుగుతుంది. ఇంత సంస్కృతి కలిగినటువంటి పెద్దలు ఇంత పరుమనీచమైన భాషలో తిట్టగలుగుతారా, వర్ణించగలుగుతారా, ఇది సాధ్యమేనా అని. ఒక స్త్రీని ఈ రకమైన భాషలో అంటారా అనే సందేహం నాకు ఉంది. నా సందేహం కూడా తీరాలంటే నేను కోరేది నలుగురిని కూర్చోబెట్టి దానికి తోడుగా మాకు కూడా అవకాశం ఇవ్వండి మేము కూడా అది విని తరించే దానికి అవకాశం కల్పించండి.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- ఏ వైపుకి సంబంధించినా, అధికార పక్షం కానివ్వండి, ప్రతిపక్షం కానివ్వండి, అందులో మహిళా సభ్యురాలిని అనవసరమైనటువంటి బాధ కలిగించేటటువంటి కామెంట్స్ చేసినప్పుడు ఎవరైనా బాధపడతారు, అట్లాగే రాజకుమారిగారు కూడా బాధపడి ఉండవచ్చు, మేము కాదనడం లేదు. ఎందుకంటే ఈ హవుడ్ కనస్ట్రక్షన్ అటువంటిది మాకు కూడా ఒక సందర్భములో ఏమీ వినపడడం లేదు. వింటే ఎవరు చేసినా మాకు ఆ పక్షం, ఈ పక్షం అనే భేదం లేదు. మా పక్షం నుంచి కూడా చేస్తే అన్‌కండిషనల్‌గా, మొన్న కూడా చెప్పాము. ఏదయినా పొరపాటు జరిగితే హుందాతనంగా చెపితే మన గౌరవం పెరుగుతుంది తప్ప తరగదు.

మిస్టర్ స్పీకర్:- వినపడడం లేదు అన్న దానికి కారణం - సభ్యులు ఒక్కొక్కరే మాట్లాడితే వినపడుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అందుకని దురదృష్టవశాత్తు మేము వినలేదు. వింటే చెప్పేవారం. వారు అంత బాధ పడవలసిన అవసరం లేకుండా చెప్పేవారము. ఏదైనా విద్యాధరరావుగారు చెప్పడం, టేప్సులో ఉంటే .....

మిస్టర్ స్పీకర్:- అన్‌కండిషనల్‌గా.....

శ్రీ కె. విద్యాధరరావు:- నా దానికి నేను విచారం వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక సభ్యురాలు తన మీద ఆపాదించుకొనే అవసరం లేదు; అనరాని మాటలు అన్నారు అని. అందుకని నమ్మి సారీ చెప్పిస్తే మంచిది. కండిషన్ ఏమీ వద్దండి.

(ఇంటరప్షన్స్)

ఒక గౌరవ సభ్యుడు:- టేప్ వినాలి.

3.50 శ్రీ పి. నాగేశ్వరరావు:- వినవలసిన అవసరం కూడా లేదు. నేను ఆమె బాధను
ఉ. అర్థం చేసుకొనే చెపుతున్నాము. ఏ స్త్రీ కూడా తనకు జరగనిది జరిగిందని కావాలని

చెపుతారని అనుకోవడం లేదు. ఏమైనాసరే ఆమెకు బాధకలిగింది, మన బాధ్యత ....... మాతోటి ప్రతిపక్ష ఉపనాయకుడు కండిషన్ లేకుండానే తన విచారాన్ని వ్యక్తం చేసి చెప్పాలి. దీనిని మళ్లీ వినవలసిన అవసరం లేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- మేము కూడా వినాలి, అందువల్ల టేప్ వినండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ఇందులో దండాలు పెట్టవలసిన అవసరంలేదు, శాసనసభ్యులకు హక్కు ఉంది. దండాలు పెట్టి అడగవద్దు. ఒకవేళ ఆయన అనకుంటే నేను విచారాన్ని ఎందుకు వ్యక్తం చేయించాలి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అంటే, అనకుంటే అని కాదు, వారు విచారాన్ని వ్యక్తం చేస్తే చాలు. ఇంతకంటే సీరియస్ మేటర్‌లో చేశాం. దీనివల్ల వారి గౌరవం పెరుగుతుంది. ఇదేదో కౌంటర్‌చేసేందుకు కాదు. ఒకవేళ ఇది జరిగివుంటే అన్‌కండిషనల్‌గా విచారణ తెలియ జేయవచ్చు. వారు బాధపడుతూ చెప్పారు. సారీ చెప్పాక దేర్ ఎండ్స్ ది మేటర్. ఇదివరకు ఇంతకంటే సీరియస్ మేటర్ వచ్చింది. వారు అపోజిషన్ లీడర్ ఎన్.టి.రామారావుగారిని "నోరు మూసుకొని కూర్చో" అని, తరువాత క్షమాపణ చెప్పినప్పుడు మేము ఆగమన్నాం ఆదేవిధంగా వారు కూడా ఇప్పుడు ఆగాలి. ఇక విద్యాధరరావుగారిని రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయవలసిందిగా కోరుతున్నాం. ఇక అనవసరంగా దీనిపై టైం వేస్ట్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- అందరికందరూ మాకు అవకాశం ఇవ్వమంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా నేను సుస్పష్టంగా చెప్పాను. ఆమెకు బాధ కలిగించాలన్న ఉద్దేశం కానేకాదు.....

ఒక గౌరవసభ్యుడు:- బండబూతులండీ .....

శ్రీ కె. విద్యాధరరావు:- దీనిని ఇంకా కొనసాగించడం నాకు ఇష్టం లేదు. నా గురించి సభ ఇంతసేపు జరగకపోవడం కూడా నాకు ఇష్టం లేదు. I express my regrets and I am sorry for what has happened.

శ్రీ టి. **వెంకటేశ్వరరావు (మధిర)**:- అధ్యక్షా, సభ యొక్క గౌరవాన్ని కాపాడ వలసిన బాధ్యత ప్రభుత్వంపైన, ప్రతిపక్షాలపైన, అందరిపైనా ఉంది. ముఖ్యంగా మనం స్త్రీలను గురించి మాట్లాడేటప్పుడు ఎంతో జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా, గౌరవిస్తూ

మాట్లాడాలి. ఈ విషయంలో ఎవరు తప్పుచేసినా మేము అంగీకరించం. విద్యాధరరావుగారు అన్‌కండిషనల్‌గా సారీ చెప్పారు కాబట్టి నాగేశ్వరరావుగారు అన్నట్లు దీనిని ఇంతటితో ముగించాలని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

గౌరవసభ్యులు:- అధ్యక్షా, టేప్ తెప్పించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ఈ సందర్భంలో మా పార్టీ అభిప్రాయాన్ని తెలియజేస్తాను. మనముందు ఎన్నో ప్రధానమైన ఇష్యూస్ ఉన్నాయి. ఏమైనప్పటికీ శాసనసభ ఉన్నత ప్రమాణాలను మీతోనే అంతరింపచేయాలన్న అభిప్రాయం మీకు ఉండవద్దు. ఈ ప్రమాణాలను ఇంకా ఉన్నత స్థాయికి తీసుకుపోవలసిన అవసరం ఉంది. మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలు తమ సమస్యలను ప్రతిబింబిస్తారన్న ఆశతో శాసనసభకు సభ్యులను పంపించారు. ఇక్కడ కార్పణ్యాలు ఉండవచ్చు, వ్యక్తిగత కక్షలు ఉండవచ్చు, ఇక్కడ ప్రభుత్వంమీద విమర్శలు ఉంటాయి. అధికారంలోకి రావాలన్న ఆశ ప్రతి రాజకీయపార్టీకి ఉండడం సహజమే. ప్రజలకు సరియైన ప్రభుత్వాన్ని ఇవ్వాలన్న తపన అందరికీ ఉంటుంది. కాని శాసనసభలో బూతులుగానే, వ్యక్తిగతంగా కించపరిచే మాటలుగానే మాట్లాడిన సభ్యులకు శాసనసభ్యులుగా ఉండే హక్కులేదని మనవిచేస్తున్నాను. గతంలో శాసనసభ బయట ఇద్దరు సభ్యురాండ్రకు సంబంధించిన వ్యవహారం ఉంది. తెలుగుదేశం సభ్యురాలిని కులం పేరుతో తిట్టారన్నారు. తిట్టారో లేదో కాని ఆ సమస్య మాత్రం ఇంకా పరిష్కారం కాలేదన్న అభిప్రాయం నాకు ఉంది. ఈనాడు శాసనసభలో రాజకుమారిగారు ఏడ్చారు. విద్యాధరరావుగారు చాలా స్పష్టంగా చెప్పారు. "చేపల పులుసు" అని వారు అన్నదానిని ఉపసంహరించుకొన్నారు. 'చేపల పులుసు గురించి ఇక మాట్లాడవలసిన అవసరం లేదు, కాంగ్రెస్ వారు ఏ పులుసు చేసుకుంటే మనకెందుకు అధ్యక్షా? అది మనకు అవసరం లేదు, అయిపోయింది. ఇక శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు బండబూతులు తిట్టారనే అంశం వచ్చింది. నాకు రామారావుగారి పట్ల గౌరవం ఉంది. అందరిపట్లా నాకు గౌరవం ఉంది, కాంగ్రెస్ వారి పట్ల గౌరవం ఉంది, వారు ప్రజాస్వామ్య పద్ధతిలో ఏది చేయాలన్నా నేను అంగీకరిస్తాను. ఎన్.టి. రామారావుగారు ఏదో అన్నారని అభిప్రాయం నాకు లేదు, కాని ఇదివరకు జనార్ధన్‌రెడ్డిగారు ఏదో అన్నారని, అది టేపులో వచ్చిందని అంటే మనందరం టేపులో విన్నాం. ఆనాడు గౌరవ సభ్యుడు పువ్వాడ నాగేశ్వరరావుగారు ప్రతిపాదిస్తే టేపు విన్నాం. నేను ఒక చిన్న సామెత చెపుతాను. ఇది ఒక అథర్ వ్రాశారు. No nation can be grateful at the cost of its soverignty and freedom. No man can be greatful at the cost of his dignity. No woman can be grateful at the cost of her chastity.

మిస్టర్ స్పీకర్:- తెలుగులో చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అది మీరు అర్థం చేసుకోండి సర్. ఇంగ్లీషులో మీకు మించిన భాష ఎవరూ మాట్లాడరనే అభిప్రాయం నాకు ఉంది. కాబట్టి నేను ట్రాన్స్ లేట్ చేసి చెప్పినట్లయితే మిమ్మల్ని అవమానం చేసినట్లుగా భావిస్తాను. కాబట్టి నేను ట్రాన్స్ లేట్ చేయను. అధ్యక్షా, మీరు సభను హాస్యమరస్‌గా తీసుకువచ్చారు. అందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఒకసారి ఒక సభ్యుడిని ముఖ్యమంత్రిగారు ఏదో అన్నారంటే టేపు విన్నాం, అప్పుడు పువ్వాడ నాగేశ్వరరావుగారు ప్రతిపాదించారు. శ్రీ రామారావుగారు అంటే టేపు రికార్డులను వినండి. విన్న తరువాత రామారావుగారు అన్నారంటే, అవమాన పరచేవిధంగా వుంటే, టేపు రికార్డు వినవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- నా అభిప్రాయం కూడా వినండి మనిషి మనిషికి ఒక సూత్రం వుండవలసిన పని లేదు. పార్టీకి ఒక సూత్రం వుండవలసిన పని లేదు. నీతి కూడా అందరికి ఒకేతీరుగా వుండవలసిందే. చేయబడ్డ ఆరోపణ చాలా తీవ్రమైంది. శ్రీమతి రాజకుమారిగారు తనను ఉపనాయకుడుగా వున్న శ్రీ కె. విద్యాధరరావుగారు, ప్రతిపక్షనాయకులు ఇంకా అంతకన్నా తీవ్రమైన మాటలు అన్నారనేది చాలా బాధపడుతున్నారు. మీరు టేపు రికార్డు తీసుకుని వినండి; ఎవరు తప్పు చేస్తే ఆ తప్పు చేసిన వారి ద్వారా క్షమాపణ చెప్పించండి.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, యీ విషయం చాలా సున్నితమైన విషయం. ఇందులో సభ గౌరవము కూడా యిమిడి వున్నది. యీ సభా గౌరవాన్ని కాపాడ వలసిన బాధ్యత మన పైన వున్నది. ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. మేము తప్పినప్పుడు మీరు అయినా కనీసం దాన్ని కాపాడవలసిన అవసరం వుంటుందని నేను మనవి చేస్తున్నాను. వాస్తవంగా ఏమి జరిగిందో మాకు అయితే తెలియదు. మేము, యిప్పుడు రాజకుమారిగారు చెప్పితేనే వింటున్నాం. ఇక్కడ ఏమి అన్నారు - ఏమి అనలేదు అని నిజంగా, వాస్తవంగా తెలియదు. ఇప్పుడు విద్యాధరరావుగారు అన్‌కండిషనల్‌గా క్షమాపణ చెప్పారు. అది సరిపోతుంది అంటే మాకు అభ్యంతరం లేదు. కాదు, వినాలి అని కోరిక వుంటే వినండి మీ పైన వదిలిపెడుతున్నాము; మాకు ఏమీ అభ్యంతరంలేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, నేను ఒక చిన్న సూచన చేస్తున్నాను. ఈ రోజు, యీ పవిత్రమైన శాసనసభలో ఇది చర్చించడం నిజంగా విచారించ దగ్గ విషయం. నా రెక్వెస్టు ఏమిటంటే, తమ ఛాంబర్‌లో టేపు వినండి? ఒకవేళ అనవసర మైన సంఘటనలు వుంటే, ఆ వ్యక్తిని పిలిపించి క్షమాపణ చెప్పించండి మీరు వినండి ఎవరైన గౌరవసభ్యులు ఆ పదజాలం వాడితే ఆ టేపు విని ఆ వ్యక్తిని పిలిపించి వారి చేత క్షమాపణ చెప్పిస్తే యీ సమస్య పోతుందని నా అభిప్రాయం.

شری محمد امان اللہ خان :- یہ بڑی بدبختی کی بات ہے کہ اس سیشن میں ایک دوسرے پر ناشائستہ
گالی گلوج کا استعمال کر رہے ہیں۔ اس سے پہلے بھی شریمتی پرتبھا بھارتی اور این راجکاری میں ایسا واقعہ
ہوا تھا۔ پریویلج موشن پر بڑا ہنگامہ ہوا۔ ہمارے اپوزیشن لیڈر شری این ٹی راما راؤ اور ڈپٹی لیڈر مسٹر

ودیادھر راؤ چیف وھپ کے ساتھ نازیبا الفاظ کا استعمال کئے ہیں ۔ اسکے بعد مسٹر ودیادھر راؤ صاحب بغیر مشروط طور پر معافی چاہ لئے ہیں ۔ اسمبلی کی ساری کارروائی ٹیپ ہوتی ہے ۔ فلور لیڈرس کے ساتھ ٹیپ سننے کے بعد جو بھی قصوروار ہے اس کو سزا دینا چاہئیے ۔

మిస్టర్ స్పీకర్:- శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ బి. వెంకటేశ్వరరావు, శ్రీ విద్యాసాగరరావు, శ్రీ నర్సిరెడ్డిగారికి ఒక్కొక్కరికి, అపొజిషన్ లీడర్సకు, ఇండిపెండెంట్సులో ఒకరికి యిచ్చాను. విన్నారు....

శ్రీ మహ్మద్ జానీ:- అధ్యక్షా,...

మిస్టర్ స్పీకర్:- మీరు - ఏమైనా వుంటే చెప్పండి.....

పంచదార, వాణిజ్యం, ఎగుమతుల ప్రోత్సాహశాఖామంత్రి (శ్రీ మహ్మద్ జానీ):- నేను సమస్యలోకి పోను. అధ్యక్షా, యీ సభలో వున్న సభ్యురాలు - స్త్రీ శాసనసభ్యురాలు మనస్సుకు తీవ్రంగా గాయం అయింది. గతంలో బయట వాడిన మాటల మీద గంటల తరబడి చర్చ జరిగింది. ఆ ఫలితాన్ని చూడడం జరిగింది. ఇక్కడ, యీ శాసనసభలో యీ రోజు ముందు జరిగిన శాసనసభలో ప్రతిపక్షనాయకులు, ఉపనాయకుడు తదితర నాయకులు ఇంకా ఏదో అన్నారు. కూర్చోండని, సిగ్గులేదని ఉద్రేకంతో అక్కడ నుంచి, ఇక్కడి నుంచి వాడుతుంటారు. క్షమాపణ, సారీ అని చెప్పుతుంటారు. అసలు యీ సభలో వాడకూడదు. స్త్రీని ఇక్కడ చిత్రవధ చేశారనే విధంగా యీ సభలో భాషను వాడినట్లు కూడా మిత్రులు చెప్పారు. 'ద్రౌపదీ వస్త్రాపహరణం' జరిగినట్లు - ఏమి జరిగిందో నాకు తెలియదు. యీ శాసనసభ సభ్యునిగా గతంలో 5 సంవత్సరాలు, ఇప్పుడు మూడు సంవత్సరాలు వున్నాను - అప్పటి నుంచి వాతావరణం చూస్తున్నాను. నేను మాత్రం యీ సభలో యిలాంటి పదాలు వాడకుండా, యిలాంటి అవమానం సభ్యురాలుకు జరగకూడదని కోరుతున్నాను. యీ సభను 5 నిముషాలు ఎడ్జరన్ చేయండి కనీసం 5 నిముషాలు వాయిదా వేసి ఫ్లోర్ లీడర్సను పిలిపించి రికార్డ్సను తెప్పించండి యీ నిర్ణయం తీసుకోండి అందరిని పిలవండి ఈ శాసనసభలో మాకు కూడా కొన్ని మర్యాదలు కావాలి - ఆ మర్యాదలు ఏమిటో గీటు గీయవలసిన పరిస్థితి యీ శాసనసభకు వచ్చిందని మనవిచేస్తున్నాను. పార్లమెంటు స్పీకరుగారు ఎక్కడో సమావేశం ఏర్పాటు చేస్తున్నారని నిన్న మొన్న పేపర్లో చూశాను. శాసనసభ్యుని యొక్క కండక్టు గురించి కూడా ఆ సమావేశంలో చర్చిస్తున్నట్లుగా పేపర్లో చదివాను. ఇక్కడ కండక్టు అవసరం - ఏ భాష ఇక్కడ మాట్లాడాలి - ఏ భాష ఇక్కడ మాట్లాడకూడదు అని నిర్ణయించాలి. తమరి అధ్వర్యంలో దయచేసి, ఆడపడచు గురించి చర్చ వచ్చినప్పుడు నాలుగు, అయిదు నిముషాలు ఎడ్జర్న చేయండి రికార్డులు తెప్పించండి వినండి, విన్న తరువాత నిర్ణయం తీసుకోండి మీ నిర్ణయానికి కట్టుబడి వుంటామని మనవి చేస్తున్నాను.

9:10 ఉ. (శ్రీమతి పి. శమంతకమణి, శ్రీమతి పి. రత్నకుమారి, నిలబడి మాట్లాడుటకు ప్రయత్నించసాగారు)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. మిస్టర్ జానీగారు మీరు చెప్పిన తరువాత అన్‌కండిషనల్ అపాలజీ వచ్చింది. నేను టేపు వినాలని కొందరు అన్నారు. అన్‌కండిషనల్ అపాలజీ చెప్పాలని కొందరు అన్నారు. నేను వినే అవసరం లేకుండా పొరపాటని అన్‌కండిషనల్ అపాలజీ చెబుతున్నాను అని వారు అన్నారు. తరువాత వినేది వినండి. నేను డెసిషన్ తీసుకోవలసి వున్నది. నాకు మీరు అడ్వయిజ్ చేయవలసిన అవసరం లేదు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఏమి చెప్పారంటే అభియోగాలు వచ్చినప్పుడు ఇరు పక్షాల వారిని ఛేంబర్‌లోకి పిలవమన్నారు. ఎర్రన్నాయుడుగారు చెప్పినట్లు వారు వినాలంటే పిలుస్తాను. నేను ఏమి చేస్తాననేది చెప్పాను. సభ సజావుగా నడిస్తే ఇవాళ అయినా సభా గౌరవం నిలిపినట్లు అవుతుంది.

శ్రీమతి పి. శమంతకమణి (సింగనమల):- అధ్యక్షా, మామూలుగా సభలో వాదోపవాదాలు, కేకలు వేయడం, గట్టిగా హేళన చేయడం, వాదించడం తద్వారా వాయిదా వేయడం జరిగింది కానీ శాసనసభలో ఒక మహిళ ఏదో అభ్యంతరం చెప్పిందన్న దానికి ఆమెను వ్యక్తిగతంగా తిట్టడమే గాకుండా అసభ్య పదజాలంతో దూషించినట్లు పేపర్లలో వచ్చింది. స్పీకర్‌గారి రూములో వున్న వాళ్ళందరు కూడా మైకుల ద్వారా విన్నారు. గ్యాలరీలో వున్న సభ్యులు అందరు వింటున్నారు. సభలో అన్న మాటను శాసనసభలోనే వినిపించడం తప్పు కాదు. 'వీధిలో చెప్పుతో కొట్టి, ఇంటిలోకి వచ్చి కాళ్ళు పట్టుకుంటాము అంటే' మేము ఓర్చుకోము. ఇతర ప్రతిపక్ష మహిళలు మాట్లాడేప్పుడు మా సభ్యులు ఎవ్వరు హేళనగా మాట్లాడలేదు. ప్రతిపక్షం వారు ఏదయినా మాట్లాడేప్పుడు పార్టీ భేదం లేకుండా మేమందరం కూడా సపోర్టు చేయడం జరిగింది. మా మహిళ మాట్లాడేప్పుడు ప్రతిపక్ష నాయకులు అసభ్య పదజాలంతో మాట్లాడడం చాలా హేయమైన విషయం. మహిళల ఓట్లతోనే తెలుగుదేశ ప్రభుత్వం రావడం జరిగింది. అలాంటి మహిళలనే ఈ రోజు అంటున్నారంటే మేము ఏ విధంగా మొఖము పెట్టుకుని బయటకు రాగలము. శాసనసభలో అన్న మాటను శాసనసభలోనే వినిపించాలి. అసభ్య పదజాలం వాడిన వారు ఎలాంటి వారు, పెద్ద వారు అయినా కానీ వారిని శాసనసభ నుంచి సస్పెండ్ చేయాలి. అంతవరకు మేము మహిళలము అందరం ఈ శాసనసభను నడవనియ్యము. ఈ విషయంలో తమరు తీవ్రంగా స్పందించి చేయాలి. తమరు మాత్రం సభలోనే టేపును వినిపించాలి. సభలో అన్న మాటలను తమరి రూములో టేపు వినడం ఏమిటి? మేము కూడా మహిళలము, ఇప్పుడు వాళ్ళందరిని పట్టుకొని నోటికి వచ్చినట్లు తిట్టి, తప్పు, క్షమించండి, ఏదో ఉద్రేకంలో అన్నాము, అపాలజీ చెబుతామని అంటే వూరుకుంటారా? మహిళలను పట్టుకుని ఈ రకంగా అనరాని మాటలు అన్నప్పుడు వారు ఎందుకు ఈ గౌరవ సభలో ఉండడం బయటకు పోయి చిల్లర మాటలు మాట్లాడుకోవచ్చు. కాబట్టి వాళ్ళను వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ శాసనసభలోనే ఆ టేపులు వినిపించాలి. ఈ శాసనసభలో అన్నారు కాబట్టి ఆ టేపు ఇక్కడే వినిపించడంలో తప్పు ఏమీ లేదు. వారు సస్పెండ్ అయ్యేవరకు మేము ఈ శాసనసభను నడవనియ్యము.

(గౌరవ సభ్యురాలు శ్రీమతి పి. శమంతకమణి పోడియం వద్దకు వచ్చి కూర్చున్న సందర్భంలో విప్ శ్రీ ఎ. జగదీష్ వచ్చి సభ్యురాలికి నచ్చచెప్పి ఆవిడ స్థానానికి పంపించడం జరిగింది)

శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ – తూర్పు):– స్త్రీల గౌరవాన్ని కాపాడమని అడుగుతున్నాము. తన పెళ్ళాం ఒక స్త్రీ కాదా? ఆయన బిడ్డలు స్త్రీలు కారా? మేము ప్రతిపక్ష "యకున్ని పచ్చి బూతులు తిట్టి సారీ అని చెబితే ఊరుకుంటారా? మహిళలు అంటే ఇంత అలుసా?

శ్రీమతి ఏ. శమంతకమణి:– రాజకీయాలలోకి స్త్రీలు రాకూడదా?

(అంతరాయం)

శ్రీమతి వి. రత్నకుమారి:– స్త్రీగా మా హక్కులను కాపాడలేనప్పుడు మమ్ములను ఈ సభలో వుండమంటారా, లేకపోతే ఈ సభలో నుంచి బయటకు వెళ్ళమంటారా?

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:– స్త్రీలు లేచి నిలుచున్నారు. కూర్చోండి పురుషుల్లారా.

శ్రీమతి వి. రత్నకుమారి:– స్త్రీల సమస్య మీద ఏ రకంగా పోరాటం జరుపుతామో చూడండి. సమాధానం చెప్పే వరకు మేము ఈ శాసనసభను నడవనియ్యం.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:– అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:– సభను నడవనియ్యం అంటున్నప్పుడు నేను మిమ్ములను ఎలా ఎలౌవ్ చేయను?

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:– ఒక్క విషయం అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– సభను నడవనియ్యం అన్నప్పుడు మైక్ ఎలా వస్తుంది? ఎవ్వరికి మైక్ యివ్వవద్దు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– తమరు రూలింగ్ యివ్వండి.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:– అధ్యక్షా,.....

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, ఒక .....

మిస్టర్ స్పీకర్:– లేడీస్ సమస్య వచ్చింది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడారు. మీ వైపు నుంచి కూడా మాట్లాడనియ్యకుంటే గౌరవం లేని వాళ్ళం అవుతాము. మీకు కూడా సమయం వస్తుంది. వాళ్ళకు యివ్వకుండా అడ్జస్టు చేస్తే.....

శ్రీ ఎ. నరేంద్ర:– ఆ విషయాలలోకి వెళ్ళడం లేదు అధ్యక్షా:

మిస్టర్ స్పీకర్:-- వాళ్ళను మాట్లాడనియ్యకుంటే మాట్లాడనియ్యలేదంటారు. మహిళల సమస్య.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఎన్.టి. రామారావుగారు ఆంధ్ర మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడతామని ఎన్నో సార్లు చెప్పి రాష్ట్రం మొత్తం తిరిగి మహిళల ఓట్లు సేకరించారు. ఆ విధంగా మహిళల ఓట్లతో గెలిచి వచ్చి మహిళలకు మర్యాద యివ్వకుండా ఏమిటి అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్:- ఏమిటి అధ్యక్షా, అని నన్ను అడిగితే ఎలా?

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- మిమ్మలను అడగడం లేదు. చెబుతున్నాను. సభకు ప్రశ్న వేస్తున్నాను. అసభ్యమైన పదజాలంతో మా తోటి శాసనసభ్యురాలిని దూషించారు. ఇక్కడ శాసనసభలో జరిగిన విషయం కాబట్టి గ్యాలరీలో వున్న వాళ్లు, పత్రికా విలేఖరులు విన్నారు. ఇది క్రొత్త విషయం కాదు. టేపు సభలోకి తెప్పించి ఇక్కడే వినిపించాలి. వినిపించడం గొప్ప విషయం ఏమీ కాదు. బయటకు రాని విషయం కాదు. ప్రతిసారి స్పీకర్ రూంలోకి టేపులు తెప్పించి విని కాంప్రమైజ్ చేయిస్తారు. అది మంచి పద్ధతి కాదు. శాసన సభలోకి ప్రతి ఒక్కరూ వినే విధంగా ఆ టేపు ఇక్కడే వినిపించాలి. అప్పుడు ప్రతి ఒక్కరికి తెలిసి వస్తుంది. ప్రతిపక్ష నాయకులు బయటకు వెళ్ళి 'అమ్మా, తల్లీ, చెల్లీ, తల్లీ' అని ఈ రోజు ఇక్కడ శాసనసభలో వున్న మహిళలను దుర్భాషలాడుతున్నారు. ఆ విషయం ఈ సభకే గాకుండా రాష్ట్రం మొత్తానికి తెలియాలి. అందుకు తమరు అనుమతించి ఆ టేపు ఇక్కడే వినిపించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈ సభకే గాకుండా ఆంధ్రప్రదేశ్‌కి వినిపించమంటారు.

గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాశాఖామంత్రి (శ్రీమతి ఎస్. ఉమా వెంకట్రాం రెడ్డి):- అధ్యక్షా, ఈ గౌరవ సభలో ప్రతిపక్షనాయకులు, ఉప నాయకులు ఈ విధంగా మాట్లాడడం చాలా దురదృష్టకరం. మా తోటి సోదరిని ఈ విధంగా మాట్లాడడం మా అందరికి చాలా బాధాకరంగా వున్నది. మా సోదరి రాజకుమారి మీద అంత పెద్ద పదజాలం వాడిన తరువాత వారు ఇక్కడ విలపించడంతో మాకు కూడా చాలా బాధా కరంగా వున్నది. అటువంటప్పుడు మీరు మా రక్షణకు రావాలి. రక్షణకు వచ్చి, ఈ 9 అసెంబ్లీలో ఇక్కడే ఈ పదజాలం వాడారు కనుక రికార్డు ద్వారా ఇక్కడ మాకందరికి టేప్పు ఉ. వినిపించాలి. ప్రతిపక్ష నాయకులు రామారావుగారు "ఆడపడుచులు అంటే నాకు చాలా గౌరవం" అంటూ చాలా సార్లు ఎన్నో సమావేశాలలో చెప్పారు. ఆ గౌరవం ఏమిటో సభ్యులకు తెలుస్తుంది. బయట ప్రజానీకానికి కూడా స్త్రీలపైన ప్రతిపక్ష నాయకులకు ఎంత గౌరవం ఉందో దీని ద్వారా తెలుస్తుంది. మీరు మా రక్షణకు వచ్చి తప్పకుండా దీని పైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి):- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఎన్.టి.రామా రావుగారికి స్త్రీల ఎడల ఎంతో గౌరవం ఉందని మాకు కూడా వారంటే గౌరవం ఉండేది.

ఇదే సభలో నన్నపనేని రాజకుమారిగారు కూడా రామారావుగారి సహచర్యంలో చాలా గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని నేర్చుకున్నాననే చెప్పారు.

(ఇంటరప్షన్స్)

ఇదే సభలో రాజకుమారిగారు ఒక సమస్య వచ్చినప్పుడు ప్రతిపక్షనాయకుల గురించి చెబుతూ వారి సహచర్యంలో ఆత్మ గౌరవాన్ని నేర్చుకున్నాననే చెప్పారు. ఆ విధంగా అన్న సోదరీమణిని ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. ఆడవారు అంటే భారతదేశంలోనే తల్లి స్థానం, సోదరీ స్థానం ఉందని చరిత్రలోనూ, పత్రికలలోను చూస్తున్నాము. కానీ ఈ రోజున శాసనసభ్యురాలు అనే గౌరవం కూడా లేకుండా ఒక మహిళను పచ్చి బూతులు మాట్లాడడం న్యాయం కాదు. ప్రతిపక్ష నాయకులు బయట మాట్లాడుతూ ఆడవారంటే శక్తి స్వరూపులు, తల్లి, చెల్లి, నా అక్క, తోడబుట్టినది అంటూ పదే పదే వక్కాణించి చెప్పారు. మేము డిమాండ్ చేస్తున్నాము. ఇందులో పార్టీ ప్రమేయం లేదు. ఏ పార్టీలో ఉన్నా కానీ ఒక స్త్రీ గురించి, అమానుషంగా మాట్లాడారు. టేప్ ద్వారా ఈ సభలో వినిపించాలి. ఈ విషయం ఈ రాష్ట్రానికి తెలియవలసిన అవసరం ఉంది. నేను డిమాండ్ చేస్తున్నాను. లేడీస్ అందరి తరఫున తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- నన్ను చెప్పనివ్వండి. మీకు ఇస్తే అందరికీ ఇవ్వవలసి వస్తుంది.

(ఇంటరప్షన్స్)

ఐ విల్ కమ్ టు యు.

(ఈ దశలో శ్రీమతి పి. శమంతకమణి, శ్రీమతి వి. రత్నకుమారి, శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ సభలోనే టేప్స్ వినిపించాలని డిమాండ్ చేయసాగారు)

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- టేప్స్ వినిపించే వరకూ సభ జరగదు.

శ్రీమతి పి. శమంతకమణి:- ప్రతిపక్ష నాయకుడిని పిలిపించండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— విజ్ఞులు, అందరూ కూర్చోండి.

న్యాయశాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- అధ్యక్షా, శాసనసభలో మనం చాలాసార్లు చాలా విషయాలపై తీవ్రంగా చర్చించుకున్నాము. వాదోపవాదాలు చాలా వేడిగా జరిగాయి. ఎంత వాడిగా, వేడిగా జరిగినా కానీ కొన్ని సార్లు మాట్లాడుతూ కొంచెం స్థాయిని మించి మాట్లాడినంత మాత్రాన ఈ పక్షం నుండి కానీ ఆ పక్షం నుండి కానీ అభ్యంతరం లేదు. ఇంతవరకూ అట్లా జరిగింది. కాని ఇప్పుడు ఈ రోజు గౌరవ సభ్యురాలు

ఇంతవరకూ అట్లా జరిగింది. కానీ ఇప్పుడు ఈ రోజు గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని చూస్తే, మేమయితే సభలో వినలేదు ఏం జరిగిందో ఆ రోజున, గొడవలో సక్రమంగా వినిపించలేదు. విన్న వారు మాకు చాలా విషయాలు చెప్పారు. వాటిని ఇప్పుడు ప్రస్తావించదలుచుకోలేదు. పత్రికలలో బూతుపదజాలాన్ని ఉపయోగించినట్లుగా వచ్చింది. చదివాము. వాస్తవాలు తెలియడం లేదు. ఒక్క విషయం మనవిచేస్తున్నాను. ఇదే సభలో ఇంతకు ముందు రోశయ్యగారు ఏదో మాట్లాడుతూ ఏమీ అనకుండానే, కూర్చున్న తరువాత ఏదో అన్నారని, అది రికార్డుకు పోయిందనీ, టేపు విన్న తరువాత సభలో వారు క్షమాపణ చెప్పేవరకూ ప్రతిపక్ష నాయకులు పట్టుబట్టి, రోశయ్యగారు అన్నది సభను అవమానించేట్లుగా ఉంది కనుక క్షమాపణ చెప్పాలన్నారు. ఏ ఒక్క సభ్యుడినో పేరుపెట్టి అనలేదు. వారు క్షమాపణ చెప్పుకున్నారు. ముఖ్యమంత్రిగారు కూర్చుని ఏదో అన్నారని చెప్పి, టేప్స్ తెప్పించి, వినిపించి, సభకు ముఖ్యమంత్రిగారితో క్షమాపణ చెప్పించారు. ఆ రోజున విన్న వారు ఎవరూ లేరు. రాజకుమారి, ప్రతిభాభారతిల మధ్యన జరిగినది సభ వెలుపల జరిగింది. సభ లోపల కాదు. దానిప్పై మూడు రోజులు చర్చించాము. ఒక మహిళ, మరొక మహిళ మధ్యన వెలుపల జరిగింది. దానిప్పై అనలేదనీ, అన్నారనీ ప్రమాణాలకు పోయారు. ఈ రోజున జరిగింది, ఒక మహిళను ఒక మహర్షిగా భావించుకుంటున్న వ్యక్తి అన్నారు. విద్యాధరరావుగారు, ఎన్.టి. రామారావుగారు కానీ, సీతారాంగారు కానీ ఇంకా చాలా మంది అన్నట్లుగా పత్రికల వారు చెబుతున్నారు. సంగతి తేలాలి. ఈ సభలో చాలా సందర్భాలలో చాలా సార్లు ఎక్స్‌పంజ్ అంటున్నారు. రికార్డులలో వస్తోంది. పేపర్స్‌లో వస్తోంది. ఎక్స్‌పంజ్ అనే పదానికి అర్థం లేకుండా పోతోంది. సభా గౌరవాన్ని, శాసనసభ్యుల మర్యాదను, ప్రవర్తనా తీరును నిర్ణయించవలసిన బాధ్యత మీకుంది. చిన్న వారు కానీ, పెద్ద వారు కానీ తమరి ముందు అందరం సమానమే. ఎవరయినా తప్పుగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారంగా కఠినంగా చర్య తీసుకునే హక్కు ఉంది. కాంగ్రెస్ సభ్యులయినా సరే, శిక్షించండి. మేము మీ వెంట ఉంటాము. ఎవరయినా సరే, మీరు విధి నిర్వహణలో వెనక్కిపోరాదు. మీరు టేప్స్ వినండి. తోచిన రీతిలో న్యాయం చెయ్యండి. ఇక్కడ మహిళా సభ్యురాలనే కాదు. ఇక్కడ మహిళలకే కాదు, బయట కానీ, వేరే ఎవరయినా కానీ అనవచ్చు. ఏ మహిళకూ రక్షణ లేకుండా పోతే, సభ్యులుగా కాపాడే బాధ్యత ఉంది. సీరియస్‌గా వ్యవహరించే అవశ్యకత ఎంతయినా ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. మా విషయం ప్రస్తావించార్రు.

మిస్టర్ స్పీకర్:- ఎప్పుడు కూడా చెప్పినప్పుడు మాట్లాడాలి అనేది నేర్చుకోండి. నా పేరు అన్నారు అనే అలవాటు పడరాదు. నేను సమాధానం చెప్పకుండా, మాట్లాడనివ్వను. మీ ఎడ్వయిజ్ అవసరం లేదు, నలుగురూ లేచి నిలబడి మాట్లాడడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

(శ్రీమతి పి. శమంతకమణి, శ్రీమతి వి. రత్నకుమారి, శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ వారి స్థానాలలో లేచి నిలబడి మాట్లాడేందుకు ప్రయత్నించసాగారు)

వారు చెప్పారు, ఎవరయినా సరే చేస్తే, బయటకు పంపండి అన్నట్లు చెప్పారు. ఆ విధంగా రానివ్వకండి. నేను చెప్పాను. కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

9.30 ఇప్పుడు మీరందరూ శాసనసభ్యులుగా కనపడుతున్నారు. రెండవది. మీరు లేచి టేప్ ఇక్కడే
ఉ.__ వినండి. ఇది వినకుంటే మేము బాయ్‌కాట్ చేస్తాము లేకుంటే అటెండు కాము అనవచ్చు కానీ అది అయినంతసేపూ శాసనసభ్యురాళ్లం మేము అటెండు కాము అని అనగూడదు. మీరు అంటే మీ ఇష్టం. నాకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది కనుక చెప్పాను. ఇది విన్న తరువాత నేను ఏమి చేయాలో డెసిషన్ తీసుకుంటాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- సర్, ఇప్పుడే చాలామంది విద్యాధర రావుగారు ప్రతిపక్ష నాయకులు కొన్ని మాటలు మాట్లాడారని చెప్పడం జరిగింది. దానికి అన్‌కండిషనల్‌గా విదాధరరావుగారు అపాలజీ చెప్పారు. ఏది ఏమయినప్పటికీ కూడా మనం హౌసులో అందరమూ కూడా డెకోరమ్ మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది. దీనిలో ఎవరూ కూడా -

(ఇంటరప్షన్స్)

వినండి. తొందరపడవద్దు. డెకారమ్ మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది. అందరమూ కూడా లీడరాఫ్ ది హౌస్ కానీ, అపోజిషన్ లీడర్ కానీ, మెంబర్స్ కానీ కడకు చైర్ మీద ఉండే మీరు కూడా డెకారమ్ మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది. దీనిలో డిస్‌ప్యూట్ లేదు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా,....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు మీరు ఏదయితే చెప్పారో మా పార్టీ తరఫున కూడా.....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా.....

(INTERRUPTIONS)

Mr. Speaker:- Nobody can dictate me. If anybody wants, I will teach him. I will even teach both sides. డెకారమ్ నేర్పవలసిన అవసరం ప్రజలు చేస్తున్నారు. డెకారమ్ ఎవరికి లేదు అన్న భావన వ్రాస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వినండి సర్. రోశయ్యగారూ ఇది అన్యాయం. ఇదేమిటి సర్ మధ్యలో? ఏమి వచ్చి పడిందని? ఎందుకు మధ్యలో లేచి నిలబడ్డారు? ఏమి అన్యాయం సర్? మళ్లీ మాట్లాడండి కావాలంటే.

Mr. Speaker:- You can talk afterwards.

శ్రీ కె. రోశయ్య:- సర్, ఐ యామ్ ఆన్ ఏ పాయింటాఫ్ ఆర్డర్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్ నన్ను చెప్పనివ్వండి. మీరు అవకాశం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- జస్ట్ ఏ మినిట్.

శ్రీ కె. రోశయ్య:- స్పీచ్ కాదు. పాయింటాఫ్ ఆర్డర్. నేను స్పీచ్ చేయడానికి ప్రయత్నం చేయడం లేదు. పాయింటాఫ్ ఆర్డర్. గౌరవనీయులు చంద్రబాబునాయుడుగారు హౌసులో డెకారమ్ మెయిన్‌టెయిన్ చేయాలి ముఖ్యమంత్రి అయినా, ఎవరయినా అన్నారు. చాలా మంచి మాట. వారిని అభినందిస్తున్నాను. కానీ మీరు కూడా డెకారమ్ మెయిన్‌టెయిన్ చేయాలి అన్నారు కావాలంటే రికార్డులు చూడండి. ఇటీజ్ యాస్పర్షన్ ఆన్ ది చైర్. అది శ్రీపాదరావుగారి మీద యాస్పర్షన్ కాదు. ఇటీజ్ ఏన్ యాస్పర్షన్ ఆన్ ది చైర్. వాటీజ్ దిస్ సర్? ఆంధ్రదేశానికి అంతా తెలుసు. అందరమూ ఎట్లా నడుస్తున్నామన్నది. చైర్‌ని కూడా ఆపాదించి డిఫేన్ చేసే మీరు కూడా చైర్ కూడా డెకారమ్ మెయిన్‌టెయిన్ చేయాలంటే - వాట్ డజీట్ మీన్? ఏమిటి సర్? ఐ యామ్ అప్పీలింగ్ టు యు - మీరు ఉన్నా, ఎవరు ఉన్నా ఆ చైర్‌కు ఉండవలసిన గౌరవం ఉండాలి. దానిని కాపాడండి. కాపాడుకుందాము అనే మాట కోరుతున్నాను.

Mr. Speaker:- Before you give any speech, you must withdraw that word.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విత్‌డ్రా చేసుకున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:- If you do not follow the rules, I cannot help.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- అధ్యక్షా,......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమిటి సర్ అన్యాయం? నన్ను గుంజీలు పెట్టిస్తున్నారు. కూర్చోబెడుతున్నారు. లేవబెడుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు అంతా విన్నట్లుగా ఇంకొకళ్లను ఎందుకు అంటారు? There is no decorum with all of you. I am commenting now. I am much pained. ఎవరు బాధ పడేది? మీరు అంతా చేస్తుంటే చాలా బాధతో చెబుతున్నాను. కూర్చుమన్నప్పుడు కూర్చోండి వినండి. ఎవరికి వాళ్ళు నిలబడితే ఎట్లా? డెకారమ్ లేని వాళ్ళు నాకు మెయిన్‌టెనెన్సు, డెకారమ్, పీస్ నేర్పుతారా? ముందు మీరు మూడు విషయాలు నేర్చుకోండి. నిశ్శబ్దం, హ్యూమర్, సౌమ్యం నేర్చుకుని నాతో మాట్లాడండి. అందరికీ చెబుతున్నాను. డెకారమ్ లేని వాళ్ళు ఎవరు మాట్లాడినా నాకు ఏమీ బాధ లేదు

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- సర్. ఇప్పుడు చాలా సందర్భాలలో జరిగాయి. దానీ మీద మనం విచారం ఎక్స్‌ప్రెస్ చేయడం తరువాత ఎక్స్‌పంజ్ చేసుకుంటూ వచ్చాము. కానీ ఇప్పుడు అపోజిషన్ పార్టీ లీడర్ అని చెప్పి వారు చెప్పడం జరిగింది. మీరు రికార్డులు చూడండి. చూసి ఏ విధంగా మీరు చెబితే ఆ తీర్పుకు ఒకే చేస్తాము. XXX

(అంతరాయం)

ఇటీజ్ ఆన్ రికార్డ్. ఇటీజ్ ఆన్ రికార్డ్. వినండి. సర్.

(అంతరాయం)

Mr. Speaker:- It will not go on record.

Sri D.K. Samarasimha Reddy:- It is a diversion tactics. Let us confine to the issue. He is sidetracking the issue.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నన్ను చెప్పనివ్వండి. ఇస్యూ మీరు డైవర్ట్ చేసి యింకొక దానికి లేకుండా - నేను మళ్ళీ ఒక మాట చెప్పినంక....

## ప్రకటన

Mr. Speaker:- This is 9.30 A.M. All questions are deemed to be answered. The question hour is over.*

(INTERRUPTIONS)

మీరు చెప్పిన దానిలో ఇంకొకటి లేకుండా - మళ్ళీ ఒకనాడు చెప్పవచ్చు కానీ ఈ విషయంలో మాత్రం స్త్రీలకు జరిగినటువంటి.....

(అంతరాయం)

---

XXX Expunged as ordered by the Chair.

*అనుబంధములో చూడనగును.

వినండి· నన్ను చెప్పనివ్వండి· నేను చెప్పడానికి మీరు అడ్డుపడకన్నా [illegible]

(అంతరాయం)

మీరు మినిమమ్ డెకారమ్ చెప్పేవాళ్ళు. మినిమమ్ డెకారమ్ ఎవరికి లేకపోతే [illegible] చేద్దాం?

(శ్రీమతి ఎస్· ఉమా వెంకట్రాంరెడ్డి, శ్రీమతి మేం రవీంద్రనాథ్, శ్రీమతి వి· సత్య కుమారి, శ్రీమతి పి· శమంతకమణి, శ్రీమతి బి· [illegible] కుమారిగారు లేచి నిలబడినారు)

మినిమమ్ చెప్పేవాళ్ళకు మినిమమ ఉండాలి· ఇక మరేమి చేస్తారు? నేను వాళ్ళనూ అంటున్నాను· మిమ్ములనూ అంటున్నాను·

(అంతరాయం)

నన్ను ఒక మాట చెప్పనివ్వండి· మీరు నలుగురూ లేచి నిలుచుంటే వినరు· నర్సయ్యగారినీ కానీ ఎవరినీ కానీ అన్నదానికి ఏమయినా ఉంటే మనకు సభ్యత ఉంటే దానిపైన ఏమి చేయాలనేది ఉంటుంది కానీ·····

(అంతరాయం)

శ్రీమతి ఎస్· ఉమా వెంకట్రాం రెడ్డి·– అధ్యక్షా,····

మిస్టర్ స్పీకర్:– మీరు మంత్రి, మీరు కూర్చోండి· ప్లీజ్ టేక్ యువర్ సీట్స్

(అంతరాయం)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– నేను మిమ్ములను కోరేది ఒక్కటే· నేను ఏమీ మాట్లాడలేదు· స్పీచ్ కూడా ఇవ్వలేదు· నా సబ్మిషన్ వినండి మీరు· రూలింగు ఇవ్వండి· తమరిని కోరేది· అపోజిషన్ పార్టీ లీడరు ఏమి మాట్లాడారో ఫ్లోర్ లీడరు ఏమి మాట్లాడారో అన్నీ వినండి· మీరు ఏ రూలింగు ఇచ్చినా కట్టుబడి ఉంటాము· మీరు న్యాయం చేయండి· మీరు రెండూ వినండి· అది వినండి· ఇది వినండి· ఫైనల్‌గా ఏ తీర్పు ఇచ్చినా దానికి ఒబే అయి ఉంటాము·

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు అవసరం లేదు· రెండోసారి వినాలి ఏమయినా ఉంటే·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఇది వినాలి· మీరు వినాలి· వినాలి· వాటీజ్ దిస్? ఎట్లా అండి?

(శ్రీ ఎ· సుదర్శన్ పోడియం వైపుకు రాసాగారు·)

(INTERRUPTIONS)

Mr. Speaker:- You have to resume your seats. అయ్యా నీవు కొత్తగా వచ్చిన శాసనసభ్యుడివి. యు గోటు యువర్ సీట్. యు గో టు యువర్ సీట్.

(అంతరాయం)

(శ్రీమతి మేరీ రవీంద్రనాథ్, శ్రీమతి వి. రత్నకుమారి, శ్రీమతి పి. శమంతకమణి, శ్రీమతి జి. అరుణ, శ్రీమతి టి. అమృతకుమారి, శ్రీమతి జి. గీతారెడ్డి, శ్రీమతి ఇ. విజయలక్ష్మిగార్లు స్పీకర్ పోడియం వద్దకు చేరి నిలబడ్డారు)

(కొంతమంది టి.డి.పి. సభ్యులు పోడియం వైపుకు రాబోతుండగా)

మిస్టర్ స్పీకర్:- యు కాన్ట్ కమ్ టు దిస్ సైడ్. యు గో దేర్. నేను ఎవరిని మూవ్ చేయకుండా నేను బయటకు పారేసే ప్రయత్నానికి రాకూడదు.

(అంతరాయం)

ఐ ఎలౌ - నేను మాట్లాడిన దానిలో ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి, బి.ఏ.సి. లో ఉన్న మెంబర్లను పిలచి మాట్లాడాలి కనుక 15 నిముషాల కోసం అడ్జర్న్ చేస్తున్నాను.

**(The House then adjourned at 9.38 A.M.)**

సభ తిరిగి మధ్యాహ్నం 12.50 గం.లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

**సభా కార్యక్రమము**

(సభ ప్రారంభం కాగానే తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నిలబడి ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు.)

Mr. Speaker:- One Minute please, I will hear you.....

(Interruptions)

(చాలామంది గౌరవ సభ్యులు పోడియం వైపు రాసాగారు)

నేను వింటాను. నేను చెప్పేది ఒక్క నిముషం వినండి. మీరు మీ సీట్లకు వెళ్లి నేను చెప్పడం అయినాక రండి.

(ఇంటరప్షన్స్)

నన్ను ఒక్క మాట మాట్లాడనివ్వండి. స్పీకర్ మాట వినకపోతే ఎలా? మీరు జిద్దు చేయవద్దు. నేను ఒక్క మాట ఎనౌన్స్ చేస్తున్నాను. నేను ఎనౌన్స్ చేశాక మీరు, రండి.

(శ్రీ ఎ. సుదర్శన్, శ్రీ టి. పెంచలయ్య గౌరవసభాపతి పోడియం దగ్గరకు వెళ్లారు.)

పెంచలయ్యగారూ, నేను ఒక్క నిముషం మాట్లాడిన తరువాత మీరు మీ యిష్టం వచ్చినట్లు చేయండి. మాట వినకపోతే ఎలా?

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఒక పిటిషన్ తమకు యిచ్చేది వుంది.

మిస్టర్ స్పీకర్:- విషయం చెప్పాక పిటిషన్ యివ్వండి. మీరు చెప్పేది వినను అనడం లేదు. ఒక్క సెకండ్, చెప్పనీయండి.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- స్పీకర్‌సాబ్, ఏక్ బాత్.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పిన తరువాత చెప్పండి.

(ట్రెజరీ బెంచెస్ నుండి కొందరు గౌరవ సభ్యులు లేచి నిలబడి ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నారు)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- నువ్వు కూర్చో. హీ ఈజ్ ద కల్‌ప్రిట్.

(INTERRUPTIONS)

Mr. Speaker:- I will allow.... Please resume your seats. విప్, ఛీఫ్ విప్ మీకూ వున్నారు కదా.

(ఇంటరప్షన్స్)

Just one minute.....

(INTERRUPTIONS)

ఏమయినా అర్థం వుందా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- లూటీ చేస్తున్నారు, రాష్ట్రం డబ్బు.

Mr. Speaker:- You are losing your precious time.

(INTERRUPTIONS)

(తెలుగుదేశం పార్టీ నుండి సి.యం. డౌన్, డౌన్ అంటూ నినాదాలు.)

## ప్రకటన

Mr. Speaker:- All the demands are deemed to have been moved and all the cut motions are deemed to have been moved.

1992-93 సంవత్సరమునకు బడ్జెటు - గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం· XXI -పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం· XLIX -స్థానిక సంస్థలకు, పంచాయతీ రాజ్యసంస్థలకు నష్టపరిహారములు, కేటాయింపులు·

అభ్యర్థన నెం· XXXVI -గ్రామీణాభివృద్ధి

"That the Government be granted a sum not exceeding Rs. 173, 76,50,000 under Demand No. XXI - Urban Development".

"That the Government be granted a sum not exceeding Rs. 29,37,54,000 under Demand No. XLIX - Compensations and Assignments of Local Bodies and Panchayati Raj Institutions".

Mr. Speaker:- Demands moved.

DEMAND NO. XXXVI - RURAL DEVELOPMENT

"That the Government be granted a sum not exceeding Rs. 842,91,39,000 under Damand No. XXXVI - Rural Development".

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

పట్టణాలలో అక్రమ కట్టడాలను అరికట్టి సక్రమంగా రోడ్ల నిర్వహణ చేయుటకు కృషి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

విశాఖపట్నంలో ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన 26 శౌచాలయాలలో పనిచేస్తున్న సుమారు 120 మంది హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారితో రోజుకు 12 నుండి 14 గంటలు పనిచేయించుతూ వారికి కేవలం 350/- నుండి 450/- వరకు మాత్రమే జీతాలు చెల్లిస్తూ, యీ శౌచాలయాల నిర్వాహకులు, కాంట్రాక్టర్ శ్రీ బి·కె· సింగ్ యీ కార్మికులను అనేక యిబ్బందులకు గురిచేస్తూ, కొంతమందిని పనిలో నుండి తీసివేసి, ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారిని పనిలోనికి తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

For not allowing necessary funds to provide drinking water and drainage system in Warangal & Janagam Towns.

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

For not improving drainage facilities in the city.

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

For not implementing slum clearance programmes effectively in the twin cities.

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

For not providing drinking water in many areas in the city.

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

For not providing houses to the weaker sections in slum areas.

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

కారవాన్ నియోజకవర్గంలో ఎస్.ఎస్. ఫ్లోరింగ్ అనేక బస్తీలలో ఎమ్.సి.హెచ్ వారు వేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

కారవాన్ నియోజకవర్గంలో ప్రతి స్లం ఏరియాలో కమ్యూనిటీ హాలు, రీడింగ్ రూం నిర్మించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదు నగరంలో "రిమోడలింగ్ డ్రైనేజి పైప్ లైన్" పూర్తి చేయనందులకు, పాత నగరంలో అసలు ప్రారంభించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని అంబర్‌పేట బతుకమ్మకుంటలో ఎమ్.సి.హెచ్. వారు హౌసింగ్ కాలనీ కొరకై డబ్బు కట్టించుకొని ఏళ్ళు గడిచినా పూర్తి చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదు నగరం యొక్క పరిశుభ్రతను ఎమ్·సి·హెచ్· వారు సరిగా కాపాడ లేకపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదు నగరంలో ఇంటినెంబర్లను పద్ధతి ప్రకారం మార్చనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 173,76,50,000/- for Urban Development by Rs. 100/-

